మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
ఆదివారం | 18 అక్టోబర్ | 2026 | పేజీలు : 08


2వ పేజీలో

## జగన్, బూడి ఆశీస్సులతో దేవరాపల్లి ఎంపీపీ బరిలో బూరె బాబురావు

### మీ దీవెనలు కావాలి

**దేవరాపల్లి , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి మండల వైఎస్ఆర్ సీపీ ఎంపీపీ అభ్యర్థిగా బోయిల కింతాడ మాజీ సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు బాబురావు శనివారం ప్రకటన విడుదల చేశారు.''మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు , దేవరాపల్లి మండల వైఎస్ఆర్ సీపీ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో

# పరిషత్తు ఎన్నికలను నిబద్ధత తో నిర్వహించాలి

- ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ చదవాలి, వాటినే పాటించాలి
- ఏర్పాట్ల పై సమీక్షించిన కలెక్టర్ ఎం .అభిషిక్త్ కిశోర్


2వ పేజీలో

**విశాఖపట్టణం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** ఎం.పి.టి.సి, జెడ్. పి.టి.సి ఎన్నికల విధులను నిబద్ధత తో నిర్వహించాలని, ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలనే పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులకు ఆదేశించారు. ప్రతి ఒక్కరూ నిబంధనావళిని క్షుణ్ణంగా చదువుకుని వారికి కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు. శనివారం నగర పోలీస్ కమిషనర్ తో కలసి కలెక్టర్ పరిషత్తు ఎన్నికల ఏర్పాట్ల పై నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసి, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 19న వెలువడుతుందని, 4జడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థనాలకు నామినేషన్ల స్వీకరణ ఈ నెల 21వ తేదీ నుండి 23వరకు స్వీకరించడం జరుగుతుందని, ఎన్నికలు నవంబర్ 3న, ఓట్ల లెక్కింపు 5వ తేదీన జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు గానూ నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. డివిజనల్ స్థాయి లో ఆర్.డి. ఓ లు ఇంచార్జ్ లుగా వుంటారని, అసిస్టెంట్ అథారిటీ గా ఎం.పి.డి. ఓ లు వ్యవహరిస్తారని తెలిపారు. 203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడమైందని, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కనీస వసతులు ఉండేలా చూడాలని సూచించారు.

# పెందుర్తి జోన్‌లో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

- ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్

**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెందుర్తి జోన్ పరిధిలోని నాయుడుతోట, రవినగర్‌లో ఉన్న భాష్యం స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేయనున్న ఎన్నికల సామగ్రిని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఉన్న మ్యాప్‌ను పరిశీలించి, ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన పలు సూచనలు చేశారు. అనంతరం పెందుర్తి జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారుల రూములను, ఎన్నికల విధుల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి ఎన్నికల విధివిధానాలు, బాధ్యతలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే కంప్లైంట్ సెక్షన్, హెల్ప్‌డెస్క్, సింగిల్ విండో వ్యవస్థలను పరిశీలించి, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో సిబ్బంది సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. జోన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంజినీరింగ్ అధికారులు సందర్శించి, అవసరమైన మరమ్మతులను తక్షణమే చేపట్టి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శానిటరీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలను సందర్శించి పారిశుధ్య పనులు, ఇతర ఏర్పాట్లను

2వ పేజీలో

# “జలాశయాల పరిరక్షణ మనందరి బాధ్యత

**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మనకు జీవనాధారమైన జలవనరులను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు పిలుపునిచ్చారు. జలాశయాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, చెత్తా చెదారం వేయడం వల్ల తాగునీరు కలుషితమవడంతో పాటు, జలచరాల మనుగడకు ముప్పు ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని మేఘాద్రి గెడ్డ జలాశయం (డ్యామ్) లోపల, చుట్టు


2వ పేజీలో

పక్కల పరిసరాల్లో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు సింహాద్రి టీఎంటీ, హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్, స్థానిక యువత ఆధ్వర్యంలో జలాశయ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు మాట్లాడుతూ, నీరు లేనిదే జీవం లేదనే ఉన్నత ఆశయంతో మన పూర్వీకులు నదులను, జలాశయాలను పవిత్రమైన క్షేత్రాలుగా భావించి గౌరవించేవారని గుర్తుచేశారు. “నీరు లేనిదే జీవం లేదు. మనకు జీవనాధారమైన తాగునీటిని అందించే జలాశయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. వాటిని ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, చెత్తాచెదారంతో కలుషితం చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంతోపాటు పర్యావరణానికి కూడా

# పరిషత్తు ఎన్నికలను నిబద్ధత తో నిర్వహించాలి

**ఒకటి తరువాయి**

మోడల్ కోడ్ వెంటనే అమలులోకి వస్తుందని, పార్టీల ప్రతినిధుల ఫోటోలు, ఫ్లెక్సీలు తొలగించాలని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. మోడల్ కోడ్ అమలు బృందాలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, పోలింగ్ అధికారులకు, సిబ్బందికి శిక్షణలు పూర్తి చేయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఇతర ఎన్నికల సామాగ్రిని ఆయా నోడల్ అధికారులు సమకూర్చుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ అధికారులు చూడాలన్నారు. నగర కమిషనర్ శంఖబ్రత్ భాగ్చి మాట్లాడుతూ 203 పోలింగ్ స్టేషన్ల కోసం 6607 మందిని పోలీస్ శాఖ నుండి బందోబస్తు కోసం నియమించడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ల ద్వారా కూడా పటిష్టమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెసి విద్యాధరి, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు, జిల్లా పరిషత్ సి.ఈ. ఓ నారాయణమూర్తి, డిప్యూటీ సి.ఈ. ఓ సందీప్, ఆర్.డి.ఓలు దిలీప్ చక్రవర్తి, మాధుర్, డి.ఈ. ఓ ప్రేమ్ కుమార్, పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి జోన్‌లో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

**ఒకటి తరువాయి**

పర్యవేక్షించాలని సూచించారు. స్ట్రక్చర్ అధికారులు, రూట్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలన చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లన్నీ ముందుగానే పూర్తి చేసి ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ రమేష్ , జోనల్ కమిషనర్ హెచ్ శంకర్రావు, నోడల్ ఆఫీసర్ శేషు శైలజ, ఎసీపీ రామలింగేశ్వరరెడ్డి, పర్యవేక్షణ ఇంజినీర్ దిలీప్, ఏ ఎం ఓ హెచ్ తదితరులు పాల్గొన్నారు.

# "జలాశయాల పరిరక్షణ మనందరి బాధ్యత

**ఒకటి తరువాయి**

తీవ్ర నష్టం కలుగుతుంది" అని పి.ఎస్. నాయుడు పేర్కొన్నారు. ప్రస్తుతం జలవనరుల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, ఇతర చెత్తాచెదారం కారణంగా తాగునీరు కలుషితమై ప్రజలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. నీటిలో నివసించే జీవులు కూడా కాలుష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయాలను పరిశుభ్రంగా ఉంచడం, వాటిలో వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని అన్నారు.

## జగన్, బూడి ఆశీస్సులతో దేవరాపల్లి ఎంపీపీ బరిలో బూరె బాబురావు

**ఒకటి తరువాయి**

నాకు ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. మీరందరూ నా శ్రేయోభిలాషులుగా ఉండటం గర్వంగా ఉంది. మీ సహాయ సహకారాలు, చల్లని దీవెనలు అందించి ఆశీర్వదించాలని వినయపూర్వకంగా కోరుతున్నాను" అని ఆయన తెలిపారు.

## బస్సు ఆగేది ఎక్కడ



**లావేరు , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించి దాదాపుగా రెండున్నర ఏళ్ళు కావస్తున్న బస్సులు జంక్షన్ వద్ద ఆగడం లేదు దీంతో విద్యార్థి నీ విద్యార్థులు ఆవేదం చెందుతున్నారు

బస్సులు ఖాళీగా ఉన్నా సరే జంక్షన్ వద్ద ఆగకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు చాలా ఇక్కట్లు పడుతున్నారు ఆర్టీసీ సిబ్బంది నిర్వాకం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా విజయనగరం నుండి శ్రీకాకుళం వెళ్లే ఎక్స్ప్రెస్ ఆగడం లేదని విద్యార్థులు వాపోతున్నారు ఏది ఏమైనప్పటికీ రోడ్డు రవాణా సంస్థ వలన ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు తీవ్రంగా ఖండిస్తున్నారు దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టి అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణం కోరుతున్నారు

# దేవరాపల్లిలో వైసీపీ కార్యకర్తల సమావేశం అందరి మాట ఒక్కటే 'గెలుపే లక్ష్యం'



**దేవరాపల్లి , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో శనివారం జరిగిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల సమావేశం స్థానిక ఎన్నికలపై చర్చతో హోరెత్తింది. డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు అధ్యక్షత వహించగా, జోన్-1 మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లే అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "రానున్న స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి. బూడి ముత్యాల నాయుడు డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఆ అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అడగండి. 19 నుంచి 23 వరకు నామినేషన్లు ఉన్నాయి, అందరూ సిద్ధంగా ఉండండి. ఈ సందర్భంగా బూరె బాబురావు (ఎంపీపీ అభ్యర్థి) మాట్లాడుతూ"నాకు ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీకి ధన్యవాదాలు. మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలి."మాజీ జడ్పీటీసి కర్రి సత్యం మాట్లాడుతూ "వార్డు సభ్యుడి స్థానం నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ వరకు అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం.డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు (సర్పంచ్ అభ్యర్థి, ) మాట్లాడుతూ"దేవరాపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉంది. నా విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సహకరించాలని కోరుతున్నాను."ఈ సమావేశంలో ఎంపీటీసీ-2 (ఎస్సీ రిజర్వు), ఎంపీటీసీ-1 (జనరల్ మహిళా రిజర్వు) స్థానాల అభ్యర్థుల ఎంపికపై కూడా చర్చించారు.కార్యక్రమంలో కె.వి.రమణ, వరదపురెడ్డి లలితా నాయుడు, వేచలపు అప్పలనాయుడు, గండి పడాల అప్పలరాజు, జాగారపు వెంకట్రావు, చొక్కాకుల రమణ, గొర్రెపోటు రమాదేవి, రామసుధ, గంగవంశపు సంతోష్, కొరుపోలు శ్రీను, పాచిల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 17న వార్డు సభ్యుల పోటీకి 528 నామినేషన్లు దాఖలు

### వార్డు సభ్యుల పోటీకి అక్టోబర్ 16, 17 తేదీల్లో కలిపి మొత్తం 594 నామినేషన్లు

**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా రెండో రోజైన శనివారం వార్డు సభ్యుల పోటీలకు 528 నామినేషన్లు దాఖలైనట్లు ఆయా జోన్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం (అక్టోబర్ 17) వార్డు సభ్యుల పోటీకి జోనుల వారీగా అందిన నామినేషన్ వివరములు: భీమిలి -- 11, మధురవాడ -31 , తూర్పు -- 41 , సౌత్ -- 107, నార్త్ -- 61, వెస్ట్-57, గాజువాక -- 150, అగనంపూడి -- 34, అనకాపల్లి -- 01 , పెందుర్తి -- 35 నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్లకు సంబంధించి ఆయా జోన్లలో అక్టోబర్ 16, 17 తేదీలలో బహుజన్ సమాజ్ పార్టీ--4, భారతీయ జనతా పార్టీ--17, భారత కమ్యూనిస్టు పార్టీ--2, సీపీఎం--7, కాంగ్రెస్ పార్టీ--9, తెలుగుదేశం పార్టీ--155, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ--190, జనసేన పార్టీ--108, ఇతర పార్టీలు--7, స్వతంత్ర అభ్యర్థులు--95 మొత్తంగా వార్డు సభ్యుల పోటీకి 594 నామినేషన్లు దాఖలైనట్లు ఆయా జోన్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన అక్టోబర్ 16వ తేదీన వార్డు సభ్యుల కు 66 నామినేషన్లు దాఖలు కాగా, అక్టోబర్ 17వ తేదీన 528 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో రెండు రోజుల్లో కలిపి మొత్తం 594 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. అలాగే మేయర్ అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్లు 7 యధాతథంగా ఉన్నాయని తెలియజేయడమైనది.

# విజయదశమికి సింహాచలంలో ప్రత్యేక ఏర్పాట్లు

**- 21న జమ్మివేట మహోత్సవం**
**- సాయంత్రం 6 గంటల వరకే దర్శనాలు**
**- ఇఓ జల్లేపల్లి వెంకట్రావు**



**సింహాచలం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ):** సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం కొండ దిగువన పూల తోటలో ఈ నెల 21న నిర్వహించనున్న విజయదశమి వేడుకల ఏర్పాట్లపై ఈవో జల్లేపల్లి వెంకట్రావు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ అధికారులు, స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.

విజయదశమి సందర్భంగా శమీ పూజ (జమ్మివేట), అశ్వవాహనంపై స్వామివారి గ్రామోత్సవం, శ్రీరామ పట్టాభిషేక సర్గ విన్నవం, పూడత్తాళ్వార్ తిరునక్షత్ర పూజలు నిర్వహించనున్నారు. రంగు రంగుల విద్యుత్ కాంతుల మధ్య, నృత్య ప్రదర్శనలు అంగరంగ వైభవంగా స్వామివారి జమ్మి వేట నిర్వహించబడును. ఈ నెల 21న సాయంత్రం 6 గంటల వరకే స్వామివారి దర్శనాలు ఉంటాయి. అనంతరం దర్శనాలు నిలిపివేస్తారు. ఆరోజు రాత్రి ఆరాధన సేవ టికెట్లు, 22వ తేదీ సుప్రభాతం, ఆరాధన సేవ టికెట్లు రద్దు చేసినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఈవో కోరారు.

# కంబాల జోగులును ఘనంగా సత్కరించిన నెలపర్తి నాగరాజు



**పాయకరావుపేట , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణంలోని ఇందిర కోలనీకి చెందిన సీనియర్ దళిత నాయకులు నెలపర్తి నాగరాజును పార్టీ అధిష్ఠానం నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జి కంబాల జోగులును శనివారం పెంటకోటలోని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు చిక్కాల రామారావు స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పూలబొకే అందజేసి, శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ సీనియర్ నాయకులు ఆదారి నూకరాజు, ఇసరపు తాతారావు, పల్యాల లచ్చబాబు, బొడ్డా శ్రీదేవి పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానానికి రూ.1,00,000 విరాళం అందజేసిన భక్తురాలు



**సింహాచలం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న 'శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకం'కు విశాఖపట్నం, హెచ్.బి. కాలనీ (భాను నగర్) నివాసి గువ్వల రాధిక శనివారం లక్ష రూపాయల (రూ. 1,00,000/-) విరాళాన్ని నగదు రూపంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షణ అధికారి కరోతి సూర్యనారాయణ దాతకు సంబంధించిన విరాళం బాండ్ మరియు రసీదును అధికారికంగా అందజేశారు. అనంతరం దాతకు శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శన ఏర్పాట్లు కల్పించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం పలకగా, అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. స్వామివారి నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేసి భక్తిభావాన్ని చాటుకున్న దాతను ఆలయ అధికారులు అభినందించారు.

## శ్రీ సింహాద్రినాథుని నిత్య అన్నప్రసాద పథకానికి విరాళం సమర్పించిన దాతలు



**సింహాచలం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ):** సింహాచలంలో కొలువైన శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి దాతలు భక్తిశ్రద్ధలతో విరాళాన్ని అందజేశారు. విశాఖపట్నం (రుషికొండ) నివాసి అయిన శ్రీ మొగ్గన్న, బుసమ్మ, మరియు వారి కుటుంబ సభ్యులు అప్పారావు, సత్యవతి , నందిత సాయి, నిహారిక సాయి) స్వామివారి నిత్య అన్నదాన నిధి కొరకు రూ. 1,00,016/- (అక్షరాలా లక్ష నూట పదహారు రూపాయలు) నగదు రూపంలో చెల్లించి రసీదు పొందారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ పిల్లా శ్రీనివాసరావు దాతలకు అన్నదానం బాండు (బాండ్ నం. 2679) అందజేశారు. అనంతరం దాతల కుటుంబ సభ్యులకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు

## శ్రీ స్వామి వారి కళా వేదికపై అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**సింహాచలం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** శ్రీ స్వామి వారి కళా వేదికపై సాయంత్రం భక్తులను, కళాభిమానులను అలరించేందుకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. తేది 17.10.2026 సాయంత్రం గం. 05:00 ల నుండి గం. 07:00 ల వరకు శ్రీ స్వామి వారి కళా వేదికపై కూచిపూడి నృత్య ప్రదర్శన వైభవంగా నిర్వహించబడింది. విశాఖపట్నానికి చెందిన 'నాట్య దీపిక కూచిపూడి అకాడమీ' గురువు ఇంద్రాణి రెడ్డి గారి ఆధ్వర్యంలో వారి శిష్యులు/కళాకారులు గణేశ పంచరత్న కీర్తన, శ్రీనివాస కళ్యాణం, అష్టలక్ష్మి స్తోత్రం, నవదుర్గ స్తోత్రం మరియు బాలగోపాల తరంగం అంశాలపై కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనను భక్తులు, సంగీత, నృత్య కళాభిమానులు విశేషంగా తిలకించి విజయవంతం చేశారు.

# ఇచ్ఛాపురం సరిహద్దుల్లో గోవుల అక్రమ రవాణా కలకలం!

**- వాహనాన్ని వెంబడించి పట్టుకున్న ఒడిశా పోలీసులు, స్థానికులు**
**- పోలీసుల వైఖరి పై బీజేపీ నాయకురాలు వసంతి తీవ్ర ఆగ్రహం**

**ఇచ్ఛాపురం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ -- ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తాజాగా దిగపొండి ప్రాంతం నుంచి దాదాపు 70 కిలోమీటర్ల దూరం వాహనాన్ని వెంబడిస్తూ వచ్చిన ఒడిశా పోలీసులు, స్థానికులు సరిహద్దు సమీపంలో గోవుల అక్రమ రవాణా వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఒడిశా చీకటి బ్లాక్ మాజీ చైర్‌పర్సన్ నరసింహమూర్తి కోడలు, బీజేపీ మద్దతురాలు వసంతి ఘటనా స్థలానికి చేరుకుని పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలల క్రితం కూడా సరిగ్గా ఇదే ప్రాంతంలో గోవుల అక్రమ రవాణాను అడ్డుకుని ఫిర్యాదు చేశామని ఆమె గుర్తుచేశారు. ఆ సమయంలో కేసు నమోదు చేసినా, తనిఖీలకు వచ్చిన వారి వివరాలు, ఫోన్ నంబర్లు ఇచ్చినా పోలీసులు నిందితులపై సరైన చర్యలు తీసుకోకుండా వాహనాలను విడిచిపెట్టారని ఆరోపించారు. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో తనిఖీలు సరిగ్గా లేకపోవడంతోనే ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని వాసంతి మండిపడ్డారు. గోవులను కాపాడేందుకు స్థానికులు సహకరిస్తుంటే, పోలీసులు బాధ్యతగా వ్యవహరించాల్సింది పోయి ఎదురుదాడి చేసే ధోరణిలో మాట్లాడటం దారుణమని ఆమె విమర్శించారు. ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు



వెంటనే స్పందించి, సరిహద్దుల్లో నిఘా పెంచి గోమాతల అక్రమ రవాణాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.



## భారత నౌకాదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాముల కదలికలకు సంబంధించిన కీలక సమాచారాన్ని అక్రమంగా చేరవేసినట్లు ఆరోపణలు..ఒక వ్యక్తి అరెస్ట్



**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగరంలోని మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేవల్ డాక్‌యార్డ్‌లో, మెరైన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన డ్రైవర్‌గా పనిచేస్తున్న కిల్లో నరేష్ కుమార్ అనే వ్యక్తి, భారత నౌకాదళానికి చెందిన నౌకలు మరియు జలాంతర్గాముల కదలికలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తికి చేరవేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విశాఖపట్నం సిటీ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్. అప్పల నాయుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, నిందితుడు ఇన్‌స్టాగ్రామ్‌లో "ishpreet525" అనే యూజర్ ఐడీ ద్వారా గుర్తుతెలియని వ్యక్తితో పరిచయం ఏర్పరచుకున్నాడు. అనంతరం వాట్సాప్ ద్వారా భారత నౌకాదళ నౌకలు, జలాంతర్గాముల కదలికలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అక్రమ ఆర్థిక లబ్ధి కోసం పంపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సమాచారాన్ని చేరవేసినందుకు నిందితుడి యూనియన్ బ్యాంక్ ఖాతాలో రెండు విడతలుగా మొత్తం రూ. 8,000/- జమ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, తన మొబైల్ ఫోన్ పోయిన తర్వాత బీహార్‌కు చెందిన వరుణ్ కుమార్, విశాఖపట్నానికి చెందిన మహమ్మద్ సాను అనే తన సన్నిహితుల మొబైల్ ఫోన్లను ఉపయోగించి కూడా గుర్తుతెలియని వ్యక్తితో సంభాషించినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఇతరుల ప్రమేయం ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు భంగం కలిగించే విధంగా, దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని అనధికారికంగా చేరవేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, అధికారిక రహస్యాల చట్టం (Official Secrets Act) సహా సంబంధిత చట్టపరమైన నిబంధనల కింద కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అనధికారిక వ్యక్తులతో పంచుకోవడం తీవ్రమైన నేరం. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు పీజీఆర్ఎస్ రద్దు

**అనకాపల్లి , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ):** అనకాపల్లి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో, జిల్లాలోని ప్రభుత్వ శాఖలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక , కార్యక్రమాన్ని డిసెంబర్ 3వ తేదీ వరకు నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున, అదేవిధంగా 14.10.2026 నుంచి 03.12.2026 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక , రద్దు చేయబడినట్లు కలెక్టర్ తెలియజేశారు.

## టిడిపి లో చేరిన బైరిపురం తాజా మాజీ సర్పంచ్

**ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న 70 కుటుంబాలు**

**కవిటి , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మండలం లోని బైరిపురం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పుల్లట ప్రభాకర్ రావుతో పాటు సుమారు 70 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, ప్రాంతాభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, పార్టీని నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కవిటి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పొందల కృష్ణారావు, బెందాళం తిరుమల, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాశ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బెందాళం రమేష్, పీపీసీస్ ఎర్ర బాసు, జెడ్ఆర్‌యూసీ



సభ్యులు రంగా, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుల్లట రాజు, కడియాల వెంకటరావు, సర్పు దేవేంద్ర, కడియాల చంటి, ప్రియ రాజేష్, ప్రియ నాగు తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

- జీవీఎంసీలో 120 వార్డులకు అక్టోబర్ 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు
- 4 జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు నవంబర్ 3న ఎన్నికలు.. 5న ఫలితాలు
- నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలోని 79 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు
- సీపీ, జీవీఎంసీ కమిషనర్లతో కలిసి ప్రెస్ మీట్లో వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్
- ఫిర్యాదుల స్వీకరణకు (జీవీఎంసీ 1800 425 00009, 95737 08855), (స్థానికం 99898 91827) నెంబర్లు



**విశాఖపట్టణం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. జీవీఎంసీ ఎన్నికలతో పాటు పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలింగ్ కేంద్రాలు, శిక్షణ, భద్రత, కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జడ్పీ సీఈవో నారాయణమూర్తి, డీపీవో శ్రీనివాసరావులతో కలిసి శనివారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టణ, పరిషత్, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు.

**జీవీఎంసీ ఎన్నికలకు సమగ్ర ఏర్పాట్లు**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 120 వార్డులకు అక్టోబర్ 28న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 30న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటి వరకు మేయర్ స్థానానికి 7 నామినేషన్లు, కార్పొరేటర్ స్థానాలకు 331 నామినేషన్లు అందినట్లు కలెక్టర్ తెలిపారు. జీవీఎంసీ పరిధిలో మొత్తం 18,37,901 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల నిర్వహణకు 10,000 మందికి పైగా పోలింగ్ సిబ్బందిని గుర్తించి, మొదటి విడత శిక్షణ పూర్తి చేశామన్నారు. 41 మంది రిటర్నింగ్ అధికారులను, 41 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించామని చెప్పారు. పోలింగ్ సిబ్బందిని కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. పది జోన్లకు పది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఏయూలో తొమ్మిది భవనాల్లో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేశామని వివరించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామగ్రిని స్ట్రాంగ్ రూములకు తరలించి, భద్రపరచనున్నట్లు వెల్లడించారు. కీలక, సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన అదనపు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలకు సంబంధించిన తదుపరి ప్రక్రియను కూడా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నామని చెప్పారు. మేయర్ అభ్యర్థి ఎన్నికల వ్యయ పరిమితి రూ.40 లక్షలు, కార్పొరేటర్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ.15 లక్షలుగా నిర్ణయించిన్లు పేర్కొన్నారు.

**పరిషత్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు**

జిల్లాలో నాలుగు జెడ్పీటీసీ, 53 ఎంపీటీసీ స్థానాలకు నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ వెల్లడించారు. అక్టోబర్ 19న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండగా, అక్టోబర్ 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. అక్టోబర్ 23 నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీగా, అక్టోబర్ 24న పరిశీలన ఉంటుందన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో 1,72,980 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. 106 ప్రాంతాల్లో 203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ నిర్వహణకు 25 రూట్లను గుర్తించి, 1,462 మంది సిబ్బంది సేవలందిస్తారని చెప్పారు. అవసరమైన మేరకు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు నాలుగు ఎంసీసీ బృందాలు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నాలుగు స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, రెండు వీడియో వీక్షణ బృందాలు, ఐదు వ్యయ పరిశీలన బృందాలు, ఐదు సింగిల్ విండో క్లియరెన్స్ డెస్కులను ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలు గరిష్ఠ ఎన్నికల వ్యయ పరిమితిగా నిర్ణయించినట్లు వివరించారు. జిల్లాలోని 79 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం 222 ప్రాంతాల్లో 802 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాకు ఏ దశలో ఎన్నికలు నిర్వహించనున్నారనే విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్పష్టత వస్తుందని కలెక్టర్ తెలిపారు.

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠిన అమలు**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు సుమారు 1,000 పోస్టర్లు, 1,600 బ్యానర్లు, 350 జెండాలను తొలగించడంతో పాటు 300కు పైగా విగ్రహాలు, 300కు పైగా శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలను కప్పివేసినట్లు వివరించారు. జీవీఎంసీ పరిధిలో ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదుల కోసం 1800 425 00009 టోల్‌ఫ్రీ నంబరును ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 99898 91827 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**మేయర్ కు పింక్ కలర్ బ్యాలెట్, కార్పొరేటర్ కు వైట్ కలర్ బ్యాలెట్**

జీవీఎంసీ పరిధిలో జరగనున్న మేయర్, కార్పొరేటర్ ఎన్నికల్లో రెండు బ్యాలెట్లపై రెండు ఓట్లు వేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పింక్ కలర్ బ్యాలెట్ మేయర్ అభ్యర్థిని, వైట్ కలర్ బ్యాలెట్ కార్పొరేటర్ అభ్యర్థిని సూచిస్తుందని స్పష్టం చేశారు. ఓటు వేశాక రెండు బ్యాలెట్ పేపర్లను ఒక బాక్సులోనే వేయాల్సి ఉంటుందని చెప్పారు. ఓటర్లు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

**6,607 మంది పోలీసులతో బందోబస్తు : పోలీస్ కమిషనర్**

జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 6,607 మంది పోలీసు సిబ్బందిని కేటాయిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల భద్రతతో పాటు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్సెస్, చెక్‌పోస్టులు, స్టాటిక్ పికెట్లు, షాడో టీమ్స్, కంట్రోల్ రూమ్, స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 177 రూట్ మొబైల్స్, 16 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా నాలుగు మండలాల్లోని 79 గ్రామ పంచాయతీల పరిధిలో బందోబస్తు ప్రణాళిక రూపొందించామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం 2,907 మంది పోలీసు సిబ్బందిని సమకూర్చుకుంటున్నట్లు వెల్లడించారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే టూ టౌన్, ఎయిర్‌పోర్ట్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మూడు ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమాచారాన్ని తన వ్యక్తిగత నంబర్ 79950 95799కు కూడా తెలియజేయవచ్చని సూచించారు.



# ఎన్నికల విధుల నిర్వహణపై పిఓ, ఏపీవో లకు స్పష్టమైన అవగాహన ఉండాలి

**గాజువాక జోన్‌లో పి ఓ, ఏ పీ ఓ ల శిక్షణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్**





**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి తమ బాధ్యతలపై పూర్తి అవగాహన ఉండాలని జీవీఎంసీ కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన గాజువాక లోని బి హెచ్ ఈ ఎల్ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పిఓ , ఏపీవో ల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి సిబ్బందికి అందిస్తున్న శిక్షణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎ ఎన్నికల విధులకు నియమితులైన పిఓ లు, ఏపీవోలు తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలని, ఎన్నికల నియమావళి, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఎ విధుల నిర్వహణలో రాజకీయాలకతీతంగా ఉండడంతోపాటు సమయపాలన, క్రమశిక్షణ, ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కమిషనర్ పరిశీలించి, అక్కడ చేపట్టిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఎన్నికలకు సంబంధించిన సామగ్రి భద్రత, కేంద్రాల నిర్వహణ, అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె. రమేష్, జోనల్ కమిషనర్ శేషాద్రి, రిటర్నింగ్ అధికారి మధులత, ఏసీపీ వెంకట్రావు, పర్యవేక్షక ఇంజనీర్ రాయల్ బాబు, ఏ ఎం ఓ హెచ్ కిరణ్, ఏపీడీ తదితర అధికారులు పాల్గొన్నారు.





# విశాఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో ఘనంగా ప్రపంచ ట్రామా దినోత్సవం




**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** ప్రపంచ ట్రామా దినోత్సవాన్ని శనివారం విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి. మన్మధరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "ఒక్క ఫోన్ కాల్... ఒక అమూల్యమైన ప్రాణానికి రక్షణ...! ప్రమాద బాధితులకు అండగా నిలుద్దాం... ప్రాణాలను కాపాడుదాం...!" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 17న నిర్వహించే ప్రపంచ ట్రామా దినోత్సవం రోడ్డు ప్రమాదాలు, ఎత్తు నుంచి పడిపోవడం, పని ప్రదేశాల్లో ప్రమాదాల వల్ల కలిగే తీవ్రమైన గాయాలపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించడం, క్షతగాత్రులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం ప్రధాన లక్ష్యమని డాక్టర్ వి. మన్మధరావు తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారని, ఈ సమయంలో అత్యవసర వైద్యం అందించడం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 108కు కాల్ చేయాలి, ప్రమాద స్థలాన్ని సురక్షితంగా ఉంచాలి, బాధితుడిని అనవసరంగా కదిలించకూడదు, రక్తస్రావం ఉంటే శుభ్రమైన గుడ్డతో ఒత్తిడి పెట్టాలి, బాధితుడి శ్వాసను గమనించాలి, సహాయం వచ్చే వరకు ధైర్యం చెప్పాలని సూచించారు. ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి భయపడవద్దని, భారతదేశంలో సద్భావంతో సహాయం చేసే వ్యక్తులకు చట్టపరమైన రక్షణలు ఉన్నాయని తెలిపారు. "నేను రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తాను, ప్రమాద బాధితులను నిర్లక్ష్యం చేయను, అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ చేస్తాను" అని ఈ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ మనోజ్ కుమార్, 108 సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# ఓటమి ఎరుగని ప్రజా బలం

- ఎదురుచూస్తున్న నిబద్ధత: పార్టీ గుర్తించేనా?
- ఎంపీపీ పీఠంపై సంతోష్ పట్నాయక్ ఆశలు?
- ఎంపీపీ రేసులో సంతోష్ పట్నాయక్



**కవిటి , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ, ప్రజల గుండెల్లో సంపాదించుకునే స్థానం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. కవిటి మండలం బెలగాం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సంతోష్ పట్నాయక్ ప్రస్థానం సరిగ్గా ఇలాంటిదే. తండ్రి వారసత్వంగా అందిన సేవా గుణాన్ని పుణికిపుచ్చుకుని, పార్టీ జెండాను భుజాన మోస్తూ, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్న ఆయన ప్రయాణం స్థానికంగా ఎందరికో స్ఫూర్తిదాయకం.

**తండ్రి బాటలోనే సేవా ప్రస్థానం**

సంతోష్ పట్నాయక్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో దశాబ్దాల అనుబంధం ఉంది. పార్టీ ఆవిర్భావం నుంచే ఆయన తండ్రి బెలగాంలో సేవలందిస్తూ, 2014లో ఉపసర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. తండ్రి చూపిన బాటలోనే నడిచిన సంతోష్, 1998లో పార్టీలో చేరి క్రియాశీలకంగా మారారు. తెలుగు యువత మండల, జిల్లా కార్యదర్శిగా ఎనిమిదేళ్లపాటు యువతను ఏకతాటిపైకి తెచ్చారు. ప్రస్తుతం రాష్ట్ర తెలుగు యువత మీడియా కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతున్నారు.

**వైసీపీ గాలిలోనూ ఎదురొడ్డి నిలిచిన ప్రజాదరణ**

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభంజనం వీచిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సంతోష్ పట్నాయక్ ప్రజాబలం ఏమాత్రం తగ్గలేదు. బెలగాం పంచాయతీ ప్రజలు ఆయన సేవాభావాన్ని గుర్తించి ఏకంగా 537 ఓట్ల భారీ మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి ప్రజల చెంతకు చేరి నిత్యావసరాలు, మందులు అందించి నిజమైన ప్రజాసేవకుడిగా నిలిచారు.



# "జలాశయాల పరిరక్షణ మనందరి బాధ్యత

**- నీటి కాలుష్యాన్ని అరికట్టేందుకు సమష్టి కృషి అవసరం" : రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు**

**- హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్, సింహాద్రి టీఎంటీ ఆధ్వర్యంలో మేఘాద్రి గెడ్డ జలాశయ శుభ్రత కార్యక్రమం**




**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మనకు జీవనాధారమైన జలవనరులను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు పిలుపునిచ్చారు. జలాశయాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, చెత్తాచెదారం వేయడం వల్ల తాగునీరు కలుషితమవడంతోపాటు, జలచరాల మనుగడకు ముప్పు ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని మేఘాద్రి గెడ్డ జలాశయం (డ్యామ్) లోపల, చుట్టుపక్కల పరిసరాల్లో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు సింహాద్రి టీఎంటీ, హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్, స్థానిక యువత ఆధ్వర్యంలో జలాశయ శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు మాట్లాడుతూ, నీరు లేనిదే జీవం లేదనే ఉన్నత ఆశయంతో మన పూర్వీకులు నదులను, జలాశయాలను పవిత్రమైన క్షేత్రాలుగా భావించి గౌరవించేవారని గుర్తుచేశారు. "నీరు లేనిదే జీవం లేదు. మనకు జీవనాధారమైన తాగునీటిని అందించే జలాశయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత. వాటిని ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, చెత్తాచెదారంతో కలుషితం చేయడం వల్ల ప్రజల ఆరోగ్యంతోపాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుంది" అని పి.ఎస్. నాయుడు పేర్కొన్నారు. ప్రస్తుతం జలవనరుల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు, ఇతర చెత్తాచెదారం కారణంగా తాగునీరు కలుషితమై ప్రజలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. నీటిలో నివసించే జీవులు కూడా కాలుష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయాలను పరిశుభ్రంగా ఉంచడం, వాటిలో వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని అన్నారు. జలవనరుల పరిరక్షణను ప్రభుత్వాలకే పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, యువత, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే జలాశయాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, భవిష్యత్ తరాలకు సురక్షితమైన నీటి వనరులను అందించవచ్చని పేర్కొన్నారు.

### జలాశయంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగింపు

ఈ సందర్భంగా హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్, సింహాద్రి టీఎంటీ సభ్యులు, స్థానిక యువత, స్వచ్ఛంద సేవకులు మేఘాద్రి గెడ్డ జలాశయంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, చెత్తను బయటకు తీసి జలాశయం లోపల, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతను ఈ సందర్భంగా అభినందించారు. జలాశయ పరిశుభ్రతను ఒక్కరోజు కార్యక్రమానికే పరిమితం చేయకుండా, ప్రతి నెలా ఒకసారి మేఘాద్రి గెడ్డ జలాశయాన్ని శుభ్రపరిచేందుకు తమ సంస్థ సభ్యులు కృషి చేస్తారని హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్, సింహాద్రి టీఎంటీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులోనూ పర్యావరణ పరిరక్షణ, జలవనరుల పరిశుభ్రతకు సంబంధించి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు.

### ప్రముఖులు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రిటైర్డ్ ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పైలా సన్నీ బాబు, నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ సభ్యులు భరణి కాన రామారావు, టి.వి.డి. దాస్, ఫరూక్ ఆర్.వి.కె. నాయుడు పాల్గొన్నారు. డాబాగార్డెన్స్ ఆదిత్య డిగ్రీ కాలేజీ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు, స్థానిక యువత, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జలాశయ శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం



**పాయకరావుపేట , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయాలను సమూలంగా నిర్మూలించే దిశగా అనకాపల్లి జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. వరుసగా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న పాత నేరస్థుడిపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 'పిట్ ఎన్.డి.పి.ఎస్' చట్టం కింద డిటెన్షన్ ఉత్తర్వులు అమలు చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. నోట్ల చిన రామకృష్ణ (వయస్సు: 24 సంవత్సరాలు,లి వృత్తి: ఏసీ టెక్నీషియన్) నర్సీపట్నం టౌన్, గుర్తించారు ?నిందితుడు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గంజాయిని సేకరించి, అనకాపల్లి మరియు పొరుగు జిల్లాలకు అక్రమ రవాణా చేస్తూ విద్యార్థులు, యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

### ఇతనిపై గతంలో నమోదైన కేసులు:

పాయకరావుపేట పోలీస్ స్టేషన్: క్రైమ్ నం. 303/2021 (యూ/ఎస్ 20(ఎ)(ii)(c), 25 r/w 8(c) NDPS Act) -- 300 కేజీల గంజాయి స్వాధీనం. కోటనందూరు పోలీస్ స్టేషన్: క్రైమ్ నం. 84/2023 (యూ/mdt 8(c) r/w 20(b)(ii)(C) NDPS Act) -- 250 కేజీల గంజాయి స్వాధీనం. కొయ్యూరు పోలీస్ స్టేషన్: క్రైమ్ నం. 35/2024 (యూ/ఎస్ 20(ఎ)(అఅ)(ఎ), 25 తీ/ష 8(ఎ) చీణూలూాూష్) -- 554.730 కేజీల గంజాయి స్వాధీనం. ఇలా మొత్తం 1,100 కేజీలకు పైగా గంజాయి అక్రమ రవాణా కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉంటూ, బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మాట్లాడుతూ:"యువత భవిష్యత్తును నాశనం చేస్తూ, సమాజ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న గంజాయి ముఠాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. ముఖ్యంగా కళాశాలల సమీపంలో విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచింది

## ఆటోలో మర్చిపోయిన నగదు, వెండి ఆభరణాలను బాధితురాలికి అందజేసిన సిఐ వినోద్ బాబు




**పాయకరావుపేట , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** ఆటోలో మర్చిపోయిన నగదు, వెండి పట్టీలు గల పర్సును సిఐ వినోద్ బాబు శనివారం బాధితురాలికి అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... కోటవురట్ల మండలం, కొత్త గొట్టివాడ గ్రామానికి చెందిన రాష్ట్రపతి నాగమణి ఈ నెల 15 న సాయంత్రం మూడు గంటల సమయంలో పాయకరావుపేట మెయిన్ రోడ్డులోని లక్కీ షాపింగ్ మాల్ వద్దకు ఆటోలో వచ్చారు. షాపు ముందు ఆటో దిగే క్రమంలో ఆమె తన పర్సు, ఒక కవర్‌ను ఆటోలోనే మర్చిపోయి దిగిపోయారు. ఆ పర్సులో పదివేలు రూపాయలు నగదు, 4 తులాల వెండి పట్టీలు, రేషన్ కార్డు ఉన్నాయి. బాధితురాలు పాయక రావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ వినోద్ బాబు వెంటనే స్పందించారు. క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి, సిసిటివి ఫుటేజ్, ఇతర వివరాల ఆధారంగా విచారణ చేపట్టారు. ఆటోను, అందులో మర్చిపోయిన వస్తువులను గుర్తించి రికవరీ చేశారు. బాధితురాలు రాష్ట్రపతి నాగమణిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పదివేలు రూపాయలు నగదు, 4 తులాల వెండి పట్టీలు, రేషన్ కార్డును అందజేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి పోయిన సొత్తును వెతికి తనకు అందించిన సిఐ వినోద్ బాబు, క్రైమ్ సిబ్బందికి బాధితురాలు నాగమణి కృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్దండపురంలో టీడీపీలోకి మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి







**- హోంమంత్రి వంగలపూడి అనిత సమక్షంలో టీడీపీలో చేరిన 50 వైసీపీ కుటుంబాలు**

**- రెండున్నరేళ్లలో రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు**

**- 2029 నాటికి స్టీల్ ప్లాంట్ తొలి దశ పూర్తి : మంత్రి అనిత**

**ఉద్దండపురం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో మాజీ ఎంపీపీ బొల్లం సూర్య చలపతిరావు (బాబ్జి) తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన బొల్లం బాబ్జి, ఆయన అనుచరులకు మంత్రి అనిత టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామానికి చేరుకున్న మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### పాయకరావుపేటతో విడదీయలేని బంధం

ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. దేవీ శరన్నవ రాత్రులు ఎంతో పవిత్రమైన రోజులని, ఈ సమయంలో చేపట్టే కార్యక్రమాలు విజయవంతమవుతాయనే విశ్వాసం ప్రజల్లో ఉందని పేర్కొన్నారు. టీడీపీలో చేరిక కార్యక్రమానికి కూటమి పార్టీల నాయకులు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, మాజీ ఎంపీపీ బొల్లం సూర్య చలపతిరావు (బాబ్జి) టీడీపీలో చేరడం ఆనందంగా ఉందని తెలిపారు.

### రూ.500 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని మంత్రి అనిత అన్నారు. గత రెండున్నరేళ్లలో సుమారు రూ.500 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పార్క్, క్యాప్టివ్ పోర్టు ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. 2029 నాటికి స్టీల్ ప్లాంట్ మొదటి దశ పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పదేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.

### భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం

పరిశ్రమల స్థాపన వెనుక ఎంతోమంది త్యాగం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. మూలపర, అమలాపురం, డీఎల్‌పురం, గునుపూడి గ్రామాలకు చెందిన రైతులు తమ భూములను పరిశ్రమల కోసం త్యాగం చేశారని గుర్తుచేశారు. భూములిచ్చిన రైతులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం అడ్డరోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ తీసుకొచ్చామని మంత్రి అనిత తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు వందకు వంద శాతం విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.







## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ హెచ్చరిక

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

- నర్సీపట్నం, కసింకోట పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లను హెచ్చరించిన పోలీసు అధికారులు



**అనకాపల్లి , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు పటిష్ట చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నర్సీపట్నం, కసింకోట పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, పాత నేరస్థులు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులను స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మాట్లాడుతూ"రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి ప్రశాంత వాతావరణంలో, నిష్పాక్షికంగా మరియు పారదర్శకంగా నిర్వహించడమే జిల్లా పోలీసు యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యం. ఎన్నికల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగించినా, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా, చట్టవ్యతిరేక లేదా సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదు. రౌడీ షీటర్లు తమ వైఖరిని మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగాలి. ఎన్నికల ప్రక్రియలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి ఘర్షణలు లేదా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్ సహా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు."

### నర్సీపట్నం టౌన్:

నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పోతిరెడ్డి శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో, నర్సీపట్నం టౌన్ సీఐ గఫూర్, ఎస్సై ఉమామహేశ్వర్ స్థానిక రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి రాజకీయ వివాదాలు, గొడవలు మరియు అవాంఛనీయ చర్యల్లో పాలుపంచుకోవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు.

### కసింకోట:

అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పీ.వీ.వీ. నరసింహారావు గారి పర్యవేక్షణలో, కసింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్టవ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవించాలని, ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అల్లర్లు లేదా శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శనివారం మేయర్ అభ్యర్ధికి 7 నామినేషన్లు.. వార్డు సభ్యుల పోటీకి 265 నామినేషన్లు దాఖలు

**వార్డు సభ్యులకు పోటీకి అక్టోబర్ 16, 17 తేదీల్లో కలిపి కలిపి 331 నామినేషన్లు**









**విశాఖపట్నం , అక్టోబర్ 17 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా రెండో రోజైన శనివారం మేయర్ అభ్యర్థి పోటీకి 7 నామినేషన్లు, వార్డు సభ్యుల పోటీలకు 265 నామినేషన్లు దాఖలైనట్లు మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆయా జోన్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మేయర్ పదవికి మొత్తం 7 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో బీఎస్పీ తరఫున కరణం కీర్తన గ్రేస్ 1 నామినేషన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వరుదు కళ్యాణి 1 నామినేషన్, భారత చైతన్య యువజన పార్టీ తరఫున నమ్మి భవాని 2 సెట్ల నామినేషన్లు, స్వతంత్రులు వియ్యపు ఉమ 1, పకృతి సి వి వి ఎ ఆర్ కె దేవిక 1, వాండ్రాసి శాంతి కుమారి 1 నామినేషన్, అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలైనట్లు మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దయానిధి వెల్లడించారు.అదేవిధంగా, వార్డు సభ్యుల పోటీకి సంబంధించి ఆయా జోన్లలో శనివారం మొత్తం 265 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో బహుజన్ సమాజ్ పార్టీ--2, భారతీయ జనతా పార్టీ--5, భారత కమ్యూనిస్టు పార్టీ 2, సీపీఎం--3, కాంగ్రెస్ పార్టీ--3, తెలుగుదేశం పార్టీ--69, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ--80, జనసేన పార్టీ--56, ఇతర పార్టీలు--4, స్వతంత్ర అభ్యర్థులు--41 మొత్తంగా వార్డు సభ్యుల పోటీకి 265 నామినేషన్లు దాఖలైనట్లు ఆయా జోన్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన అక్టోబర్ 16వ తేదీన వార్డు సభ్యుల కు 66 నామినేషన్లు, అక్టోబర్ 17వ తేదీన 265 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో రెండు రోజుల్లో కలిపి మొత్తం 331 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు.